క్లుప్తంగా

ప్రిన్సిపాల్‌ను అభినందించిన కమిషనర్



ప్రిన్సిపాల్ కళ్యాణిని అభినందిస్తున్న కమిషనర్ పోలా భాస్కర్

ఒంగోలు సెంట్రల్: స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కళ్యాణిని ఉన్నత విద్య కమిషనర్ డాక్టర్ పోల భాస్కర్ అభినందించారు. కళాశాలకు న్యాక్ ఏ గుర్తింపు వచ్చిన సందర్భంగా శుక్రవారం మంగళగిరిలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బందితో కలిసి కమిషనర్‌ను కళ్యాణి కలిశారు. రాబోయే విద్యాసంవత్సరం నుంచి అటానమస్ కళాశాలగా మార్పునకు తగిన చర్యలు తీసుకోవాలని ఆమెకు కమిషనర్ సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ కళ్యాణిని కమిషనర్ సన్మానించారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ కుసుమకుమారి, నాక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ జి.ధనుంజయరావు, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసులు, లైబ్రేరియన్ జేఎస్ సురేష్‌కుమార్, సులక్షణ, సుశీల, సాయిలను అభినందించారు.

పొగనారు రైతులకు శిక్షణ

ఒంగోలు సెంట్రల్: పొగనారుమడుల పెంపకంలో యాజమాన్యంపై రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మద్దిరాలపాడులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒంగోలు–2 పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి కోవి రామకృష్ణ పాల్గొని రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. నారును ట్రేలలో పెంచితే నాణ్యత, దిగుబడి మంచిగా వస్తుందన్నారు. సరైన వయసు గల నారు మాత్రమే ఉపయోగించాలన్నారు. నారుమళ్లలో సమగ్ర సస్యరక్షణతో పాటు పంట నియంత్రణ పాటించాలని కోరారు. ఐటీసీ అధికారి జి.వెంకట్రావు, ఫీల్డ్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్లు, పీఎస్ఎస్‌హెచ్ రామాంజనేయులు, జీపీఐ యు.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రైతులకు మొక్కలు పంపిణీ చేశారు.



ఇనమనమెళ్లూరులో రోగులకు కిట్లు పంపిణీ చేస్తున్న సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, ఎంపీపీ, నాయకులు



రాపర్లలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, జెడ్పీటీసీ యాదాల దంపతులు, నాయకులు



పేర్నమిట్టలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, దుంపా చెంచిరెడ్డి

ప్రజలందరికీ ఆరోగ్యం

- అందుకోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం
- సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

మద్దిపాడు: రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య సంరక్షణ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు తెలిపారు. మండలంలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి వ్యవసాయం, విద్య, వైద్య రంగాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారని వివరించారు. అందులో భాగంగానే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు వైద్యం చేరువ చేశారని కొనియాడారు. గ్రామాల్లోకే నిపుణులైన దాక్టర్లను పంపి పేదలకు మెరుగైన వైద్యం చేయిస్తున్నారన్నారు. ప్రజలకు ఇంత మేలు జరుగుతుంటే టీడీపీ నాయకులు ఓర్వలేక పచ్చపత్రికల ద్వారా విషాన్ని చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుతో రాష్ట్ర ప్రభుత్వంకు ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. ఎవరు ఎన్ని మోసపూరిత మాటలు చెప్పినా ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ పథకాల పేర్లు మార్చి తాము అధికారంలోకి వస్తే అవన్నీ చేస్తామని చెబుతున్నారని, కానీ 2014–19 కాలంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదని ఎమ్మెల్యే నిలదీశారు. శాశ్వత సచివాలయ నిర్మాణం చేయడానికి బదులు తాత్కాలిక భవనాలు నిర్మించి కోట్లు దండుకుంది ఎవరని ప్రశ్నించారు. ప్రజలంతా వారికి మేలు చేసే వ్యక్తిని గుర్తించారని, వచ్చే ఎన్నికల్లోనూ టీడీపీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకా అరుణకోటిరెడ్డి ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ రజని, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ అప్పారావు, నాగులుప్పలపాడు మండల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, హౌసింగ్ బోర్డు డైరెక్టర్ విజయకుమార్, సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు, గుడ్డపాతల రవి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, తేళ్ల పుల్లారావు, రాయపాటి రమేష్, పిట్టల ఆంజనేయులు, అన్వేష్, ప్రభాకర్, రామాంజనేయులు, పిచ్చిరాజు, సన్నపురెడ్డి రమణమ్మ, గ్రామ సర్పంచ్ ఏకుల ఏడుకొండలు ఆకుల శ్రీనివాసరావు, పలువురు గ్రామ నాయకులు, హృద్రోగ నిపుణులు డాక్టర్ చైతన్య, చిన్నపిల్లల వైద్య నిపుణులు శ్రీనివాసరావు, ఆస్పత్రి డాక్టర్లు ఆనందమోహన్, వినీల, శిరీష, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జయరాజు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు, వలంటీర్లు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారు...

నాగులుప్పలపాడు: గ్రామీణ ప్రాంతాలకు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులను పంపించి క్షేత్ర స్థాయిలో పేదల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి తీసుకుంటున్న శ్రద్ధకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుంటున్నారని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. మండలంలోని రాపర్ల సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు అందిస్తున్న వైద్యసేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి సమస్యలడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ రాష్ట్ర ప్రత్యేక అధికారి యాదాల అశోక్‌బాబు, జెడ్పీటీసీ యాదాల రత్నభారతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, గ్రామ సర్పంచ్ డాకా అనసూయమ్మ రమణారెడ్డి, చవటపాలెం సర్పంచ్ కాట్రగడ్డ వనజ శ్రీనివాసరావు, రాపర్ల పీఏసీఎస్ అధ్యక్షుడు ఇనగంటి వెంకట రమణారెడ్డి, ఎంపీడీవో జయమణి, తహసీల్దార్ సుజన్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

రూపాయి ఖర్చులేకుండా కార్పొరేట్ వైద్యం...

చీమకుర్తి: పేదప్రజలకు ఒక్క రూపాయి కూడా ఖర్చులేకుండా కార్పొరేట్ వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. శుక్రవారం పేర్నమిట్టలోని 42వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ, ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే టీజేఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి పాల్గొని ప్రజలకు కిట్లు పంపిణీ చేశారు.

పులికొండలో రోగులకు మందుల పంపిణీ...

చీమకుర్తి మండలం పులికొండ గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులతో పాటు వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వృద్ధులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, సర్పంచ్ ఎం.రాజేంద్రకుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను పరిశీలించిన మేయర్ గంగాడ...

ఒంగోలు సబర్బన్: స్థానిక రాజాపానగల్ రోడ్డులోని ఘోషా హాస్పిటల్ వార్డు సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పరిశీలించారు. ఒంగోలు నగరంలోని ఆరు సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించారు. నగరంలోని బొల్లినేనివారిపాలెం, రాజాపానగల్‌రోడ్డు–1, 2, గోపాల్‌నగర్–1, ఎస్‌బీఐ కాలనీ, శాంతినగర్ వార్డు సచివాలయాల పరిధిలో క్యాంపులు నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. మేయర్ గంగాడ సుజాతతో పాటు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొని ప్రజలందరికీ వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నగరంలోని 9 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ (యూపీహెచ్‌సీ) పరిధిలోని సచివాలయాల ప్రజల కోసం ప్రత్యేకంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించామన్నారు. శిబిరంలో ఇద్దరు జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు, ఒక ఆప్తమాలజీ, ఒక కార్డియాలజీ వైద్యులు పాల్గొని పరీక్షలు నిర్వహించారని వెల్లడించారు. అనంతరం ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. 28వ డివిజన్ కార్పొరేటర్ నీలంరాజు సరోజ, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ మనోహర్‌రెడ్డి, ఎంఈ జానీ, శానిటరీ సూపర్‌వైజర్ ఎస్.పిచ్చయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.



పులికొండలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, పార్టీ కన్వీనర్



రంగాయపాలెంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్‌లు సౌందర్య, స్వరూప

అందరికీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం...

రంగాయపాలెం (కొత్తపట్నం): ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని మండలంలోని పాదర్తి, రంగాయపాలెం సర్పంచ్‌లు కట్టా సౌందర్య, గాలి స్వరూప అన్నారు. రంగాయపాలెం వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్‌లు అధ్యక్షత వహించి మాట్లాడారు. అనంతరం కళ్లజోళ్లు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గాలి ముసలారెడ్డి, డాక్టర్ వైష్ణవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనూరాధ, ఎంపీటీసీ సభ్యురాలు గుడి అరుణ, డాక్టర్ హేమంత్‌కుమార్, యాడీసీ శరత్‌బాబు, సచివాలయ కన్వీనర్ షేక్ కరిముల్లా, షేక్ అజీమ్, నిమ్మల శ్రీను, ఎంఎల్‌హెచ్‌పీ జాన్సీ, ఏఎన్ఎం లక్ష్మి, హెల్త్ న్యూట్రీస్ లక్ష్మి, వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు





ఒంగోలులోని గంటాపాలెంలో సరస్వతీదేవి అలంకరణలో పార్వతీదేవి, కిటకిటలాడుతున్న భక్తులు



కేశవస్వామిపేట చెన్నకేశవస్వామి ఆలయంలో విద్యాలక్ష్మి అలంకరణలో రాజ్యలక్ష్మీదేవి

ఒంగోలు మెట్రో: దసరా సందర్భంగా నిర్వహిస్తున్న దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరోరోజు అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చి పూజలందుకున్నారు. స్థానిక కొప్పోలులోని చెన్నకేశవ, ఆంజనేయస్వామి దేవస్థానంలో కొలువైయున్న రాజ్యలక్ష్మి అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి మహా సరస్వతి యజ్ఞం నిర్వహించారు. విద్యార్థులు భారీగా పాల్గొని విద్యా కంకణాలు కట్టించుకుని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీమాన్ పరాంకుశం సమీర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా ఒంగోలులోని కేశవస్వామిపేట లలితాశ్రమంలో మాతృశ్రీ విజ్ఞానానంద సరస్వతి మాతాజీ ఆధ్వర్యంలో సరస్వతీదేవికి పూజలు నిర్వహించారు. ప్రవచన కార్యక్రమం అలరించింది. టీటీడీ తిరుప్పావై ప్రాజెక్టు ఉపన్యాసకుడు నెమ్మాని సీతారామమూర్తి ప్రాచీన పద్య కవుల రచనల ఆధారంగా శారదాదేవి వైభవాన్ని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ సనాతన ధార్మిక సంఘ అధ్యక్షుడు యలమంద కోటేశ్వరశర్మ, పద్య కవి నిమ్మగడ్డ ప్రసాదరావు, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

కరవదిలో...

ఒంగోలు రూరల్: మండలంలోని కరవదిలో గంగా పార్వతీసమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో సరస్వతీదేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన పూజారి తమ్మవరపు బాబు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

పెదకొత్తపల్లిలో...

మద్దిపాడు: మండలంలోని పెదకొత్తపల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో అమ్మవారు శుక్రవారం విద్యాలక్ష్మిగా కొలువై దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు అగమ ప్రవర దివి వెంకట శేషాచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

చీమకుర్తి హరిహరక్షేత్రంలో...



కరవది రామలింగేశ్వర ఆలయంలో సరస్వతీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

చీమకుర్తి: స్థానిక హరిహరక్షేత్రంలో అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకుడు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి విశేష పూజలతో నూతన పట్టువస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.



పెదకొత్తపల్లి చెన్నకేశవస్వామి ఆలయంలో విద్యాలక్ష్మిగా అమ్మవారు





ఒంగోలులోని బాలాజీరావుపేటలో సరస్వతీదేవి అలంకరణలో కనకదుర్గమ్మ, భక్తులతో రద్దీగా ఉన్న ఆలయం



అచలానందాశ్రమంలో సరస్వతీదేవికి అభిషేకం చేస్తున్న విద్యార్థులు

నేటి నుంచి ప్రకాశం క్రికెట్ లీగ్

ఒంగోలు: పది ఓవర్ల ప్రకాశం క్రికెట్ లీగ్ పోటీలు శనివారం నుంచి స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మాగుంట యూత్‌ఫోర్స్ సభ్యులు వెంకటాద్రిరెడ్డి తెలిపారు. స్థానిక మాగుంట కార్యాలయంలో శుక్రవారం ఈ మేరకు క్రికెట్ పోటీల నిర్వహణ వివరాలను మాగుంట యూత్ ఫోర్స్ సభ్యులు మీడియాకు వెల్లడించారు. ముందుగా పోటీలకు సంబంధించిన కరపత్రాలను వెంకటాద్రిరెడ్డితోపాటు బెల్లం సత్యన్నారాయణ, కుప్పా రంగసాయి, ఆత్మీయ బ్రహ్మయ్య, రావూరి బుజ్జి, తాతా ప్రవీణ్ కన్నా, మాబు, కరిముల్లా తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటాద్రిరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డి ఆలోచనలతో జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు మార్కాపురం అసెంబ్లీ పోటీలను పూర్తిచేశారన్నారు. అందులో భాగంగా ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీలను నిర్వహిస్తారని చెప్పారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి గెలుపొందిన జట్లతో ఫైనల్ మ్యాచ్‌లను నిర్వహించి గెలుపొందిన క్రీడాజట్లకు బహుమతులు అందిస్తారని చెప్పారు. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30 వేలు, ఉత్తమ బ్యాట్స్‌మన్, ఉత్తమ బౌలర్, ఉత్తమ ఫీల్డర్‌తో పాటు మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికైన వారికి రూ.5 వేలు చొప్పున బహుమతులు అందిస్తారన్నారు. ఈ పోటీలను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తారని, ఈ పోటీల్లో పాల్గొనేందుకు ప్రవేశం పూర్తిగా ఉచితం అన్నారు. ఇప్పటి వరకు 30 జట్లు వచ్చాయన్నారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం నుంచి ఉదయం పోటీలు ప్రారంభం అవుతాయని వెంకటాద్రిరెడ్డి పేర్కొన్నారు.



పోటీల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాగుంట యూత్ ఫోర్స్ నాయకుడు వెంకటాద్రిరెడ్డి తదితరులు

3న స్టేట్‌లెవల్ అచీవ్‌మెంట్ సర్వే

ఒంగోలు: స్టేట్ లెవల్ అచీవ్‌మెంట్ సర్వేని నవంబరు 3న జిల్లాలో ఎంపిక చేసిన అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని డీఈవో వీఎస్ సుబ్బారావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ పరీక్ష జరుగుతుందని, పరీక్షలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి రాష్ట్ర, జిల్లా, మండలాలకు విద్యా సాధన ర్యాంకులను కేటాయిస్తారన్నారు. ఈ పరీక్షను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు డిగ్రీ, డీఈడీ, బీటెక్ విద్యార్థులను ఎంపిక చేశారన్నారు. మొత్తం 1703 మంది అవసరం కాగా 1753 మంది వివరాలను స్వీకరించామన్నారు. వీరిని ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా పేర్కొంటారని, వారు మాత్రమే పరీక్ష నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ పరీక్ష నవంబరు 3న ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 3, 6, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు మాత్రమే నిర్వహిస్తారని చెప్పారు. పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలు ఈనెల 30వ తేదీకి జిల్లాకు చేరుకుంటాయని, వాటిని నవంబరు 1న మండలాలకు పంపిస్తామన్నారు. వాటిని ఎంఈవోలు భద్రపరిచి 3వ తేదీ పరీక్ష నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షతోపాటు ఐరన్ టాబ్లెట్లు, శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ తదితర అంశాలపైన సమీక్షించారు. సమావేశంలో డీసీఈబీ కార్యదర్శి వై.వెంకట్రావు, సమగ్రశిక్ష ఏఎంవో రమేష్, ఏఎస్‌వో ఎస్.అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో వీఎస్ సుబ్బారావు